జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP   సంపుటి : 1   సంచిక: 160   గురువారం 6 నవంబర్– 2025 పేజీలు : 4   వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్



అమరావతి, (సందేశం టైమ్స్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో అమరావతి సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం ఇవాళ(బుధవారం) సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడుతున్నారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. ఈరోజు మంత్రుల బృందం సమావేశమై తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.



## ప్రధాని మోదీని కలిసిన టీమ్ఇండియా మహిళా ఛాంపియన్లు

న్యూఢిల్లీ:(సందేశం టైమ్స్) : వన్డే ప్రపంచకప్‌ను గెలిచి దేశానికి గర్వకారణమైన టీమ్ఇండియా మహిళా జట్టు, బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని న్యూఢిల్లీలో కలిసింది. ఈ సందర్భంగా ప్రధాని తన అధికార నివాసంలో జట్టు సభ్యులకు ఆతిథ్యం ఇచ్చి, హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, వరుసగా మూడు మ్యాచ్‌లలో ఓటములు ఎదుర్కొన్నప్పటికీ టీమ్ఇండియా ఆత్మవిశ్వాసంతో అద్భుతమైన పునరాగమనం చేసి దేశ గౌరవాన్ని ఎత్తి పట్టిందని ప్రశంసించారు. మహిళా క్రికెట్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. జట్టు కెప్టెన్‌తో పాటు కోచ్, సపోర్ట్ స్టాఫ్ సభ్యులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. జట్టు విజయంపై దేశవ్యాప్తంగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నో పోలీస్, నో పార్టీ.. ఓన్లీ పబ్లిక్.. ఎమ్మెల్యే ఒంటరి పర్యటన



2 లో

కృష్ణా,(సందేశం టైమ్స్) :ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పెనమలూరు నియోజకవర్గంలో ఒంటరిగా పర్యటన చేపట్టారు. సమస్యలను ఒక్కరోజులో పరిష్కరించలేనని.. తనకున్న సమయంలో పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే చెబుతున్నారు. నో పోలీస్ .... నో పార్టీ.... ఓన్లీ పబ్లిక్ అంటూ ఎమ్మెల్యే ఒక్కరే పర్యటన సాగించారు.

## నేలపై కూర్చుని విద్యార్థులతో ముచ్చటించిన రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం,(సందేశం టైమ్స్) : జిల్లాలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పర్యటన కొనసాగుతోంది. ఈరోజు (బుధవారం) శ్రీకాకుళం పట్టణంలో ఉమెన్స్ కళాశాలలో అదనపు భవనాల ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాలలో తన తల్లి కూడా చదివారని తెలిపారు. స్టేట్‌లో అధికంగా ఈ మహిళా కళాశాలలో విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. రూ. 99 లక్షలతో 5 అదనపు తరగతి గదులు నిర్మించామని తెలిపారు. పిల్లల మైండ్ అభివృద్ధి చెందాలంటే అందరూ ఆటలు ఆడాలని కేంద్రమంత్రి అన్నారు.కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా

మిగతాది 2లో

## టివికె పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా విజయ్



చెన్నై (సందేశం టైమ్స్) : తమిళిగ వెట్రి కళగం పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజరు పేరును ప్రకటించారు. బుధవారం ఉదయం చెన్నైలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన స్పెషల్ జనరల్ కౌన్సిల్ సమా వేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కౌన్సిల్ సభ్యులు తీర్మానం కూడా చేశారు. కాగా, 2026లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో తమిళనాడు స్థాపించిన టివికె పార్టీ కూడా బరిలో దిగనుంది. ఈ ఎన్నికల దృష్ట్యానే ముందుగానే ఆ పార్టీ సిఎం అభ్యర్థిగా విజరుని ప్రకటించారు. ఇప్పటివరకు డిఎంకె, అన్నాడిఎంకెలు మధ్యే పోటీ జరుగుతూ వస్తోంది. ఈ పార్టీలతో టివికె ఈ ఎన్నికల్లో తలపడనుంది.

## భారీ పెట్టుబడులు, ఒప్పందాలకు విశాఖ వేదిక.. మంత్రి డీబీవీ స్వామి కీలక వ్యాఖ్యలు

విశాఖపట్నం, (సందేశం టైమ్స్) : ఉద్యోగాల కల్పనకు కూటమి ప్రభుతం ప్రత్యేక చర్యలు చేపట్టిందని విశాఖపట్నం ఇన్‌చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వ్యాఖ్యానించారు. ఎన్నికల మేనిఫెస్టోలో తాము ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలని కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. విశాఖపట్నంలో సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి.ఆర్థిక కేంద్రంగా వైజాగ్ అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. ఇవాళ(బుధవారం) ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో విశాఖలో ఈ నెల 14,15వ తేదీల్లో జరిగే పార్టనర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి డీబీవీ స్వామి పరిశీలించారు.




మిగతాది 2లో

## వేడుకల కోసం పుట్టపర్తికి 200 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

(సందేశం టైమ్స్) : ఇటీవల ఆయన శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిని సందర్శించి, జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయంలో సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ప్రతినిధులతో సమావేశమై రవాణా సదుపాయాలపై చర్చించారు.

మిగతాది 2లో





## రాష్ట్రం నుంచి జగన్‌ను తరిమికొట్టాలి..

విజయవాడ(సందేశం టైమ్స్) : మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని.. అలాగే జగన్‌కూ సూపర్ చెక్ పెట్టబోతున్నామని చెప్పారు.

మిగతాది 2లో

## ఏపీలో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు.. ఆరుగురు అరెస్ట్

మిగతాది 2లో

మొదటి పేజీ తరువాయి

# భారీ పెట్టబడులు, ఒప్పందాలకు విశాఖ వేదిక.. మంత్రి డీబీవీ స్వామి కీలక వ్యాఖ్యలు

మంత్రి వెంట ఎమ్మెల్యేలు, వెలగపూడి, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, జిల్లా కలెక్టర్ అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. ఈ నెల 14,15వ తేదీల్లో ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో పార్టనర్‌షిప్ సమ్మిట్ జరుగుతుందని వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, కేంద్రమంత్రులతో సహా 20 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి.

ఈ పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా 9.8 లక్షల కోట్ల పెట్టుబడుల ఆహ్వానానికి అవకాశాలు ఉన్నాయని వివరించారు. భారీ పెట్టబడులు, ఒప్పందాలకు విశాఖ వేదిక కాబోతోందని ఉద్ఘాటించారు. ఈ పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా సుమారు 410 ఒప్పందాలు జరుగుతాయని వెల్లడించారు. అలాగే, 7.5 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని నొక్కిచెప్పారు. భాగస్వామ్య సదస్సు సందర్భంగా ఒప్పందాలు, పరిశ్రమలకు శంకుస్థాపనలు కూడా జరుగుతాయని మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామి పేర్కొన్నారు.

దయాలసిస్ మిషన్లని ప్రారంభించిన మంత్రి డీబీవీ స్వామి..

మరోవైపు..విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రి నెఫ్రాలజీ విభాగంలో 9 హిమో డయాలసిస్ మిషన్లను మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, కేజీహెచ్ వైద్యులు పాల్గొన్నారు. సీఎస్ఆర్‌లో భాగంగా ఎన్‌టీపీసీ రూ.2 కోట్ల వ్యయంతో 9 హిమో డయాలసిస్‌లని సమకూర్చింది. నెఫ్రాలజీ విభాగానికి 9 హిమో డయాలసిస్ మిషన్లను సమకూర్చిన ఎన్‌టీపీసీకి మంత్రి డీబీవీ స్వామి ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రం నుంచి జగన్‌ను తరిమికొట్టాలి..

జగన్‌కు అధోగతి తప్పదన్నారు. జగన్ బతుకును ఘోరం చేస్తామంటూ ధ్వజమెత్తారు. ప్రజలే ఛీ కొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని విమర్శించారు. భారతి రెడ్డి రూ.400 కోట్లు బంగారం కొన్నారని గుర్తు చేశారు.

రాష్ట్రంలో జగన్.. భారతి రాజ్యాంగాన్ని అమలు చేశారని ఆదినారాయణ రెడ్డి ఆరోపించారు. పులివెందుల ఎన్నికలలో జగన్‌ను ప్రజలు తరమికొట్టారని పేర్కొన్నారు. బడ్జెట్ అంటే అక్షయపాత్ర కాదు.. కల్పతరువు కాదు.. ఆ మాత్రం తెలియకుండా జగన్ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గూగుల్ డేటా సెంటర్ వస్తే జగన్ ఓర్వలేక పోతున్నారన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎంతోమంది పాత్ర ఉందని చెప్పారు. అసలు దోషులు దాగి ఉన్నారు.. వారికోసం సీబీఐకి కేసు అప్పగించాలని సూచించారు. వైఎస్ వివేకానంద రెడ్డిని తాను, బీటెక్ రవి, సతీష్ రెడ్డి కలిసి చంపామని వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేలపై కూర్చుని విద్యార్థులతో ముచ్చటించిన రామ్మోహన్ నాయుడు

సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల నుంచి కోరుకునేది ఒక్కటే అని.. యూత్ అంతా రాణించాలని ఆకాంక్షించారు. పిల్లలంతా పెద్ద పెద్ద లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పిల్లలంతా చదువు సమయంలో చదువు పైనే దృష్టి పెట్టాలని సూచించారు. వేదిక ఎదురుగా విద్యార్థులతో కలిసి నేలపైన కూర్చుని మరీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ముచ్చటించారు. అనంతరం కల్లేపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. కోతకు గురైన పెద్ద గనగళ్లవానిపేట వద్ద సముద్ర తీరాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించారు.

## వేడుకల కోసం పుట్టపర్తికి 200 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

శతజయంతి వేడుకలకు దేశ, విదేశాల నుంచి వేలాది భక్తులు రానున్న నేపథ్యంలో, ఎలాంటి రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.తరువాత స్థానిక ఆర్టీసీ డిపో, బస్టాండ్‌లను అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపడం ద్వారా సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే తమ లక్ష్యమని ద్వారకా తిరుమలరావు తెలిపారు. అవసరమైతే అదనపు సర్వీసులను కూడా ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన వెల్లడించారు.ఇక శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు నవంబర్ 23న పుట్టపర్తిలో ఘనంగా జరగనున్నాయి. ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండుగగా ప్రకటించింది. ఉత్సవాల్లో సుమారు 185 దేశాలకు చెందిన భక్తులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు హాజరుకానున్నారు.

# ఏపీలో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు.. ఆరుగురు అరెస్ట్

కడప, నవంబరు5 (సందేశం టైమ్స్): ఆన్‌లైన్ యాప్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్న ఓ ముఠా గుట్టు రట్టు చేశారు కడప జిల్లా పోలీసులు పొద్దుటూరులో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కి పాల్పడుతున్న ఆరుగురు బెట్టింగ్ ముఠా సభ్యులని ఇవాళ(బుధవారం) అరెస్టు చేశారు. ఈ క్రమంలో బెట్టింగ్ ముఠా సభ్యులపై బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. ఆరుమంది క్రికెట్ బుకీల దగ్గరి నుంచి రూ. 6.28 లక్షల నగదు, 8 మొబైల్ ఫోన్లు, బ్యాంక్ పాస్ బుక్‌లని స్వాధీనం చేసుకున్నారు కడప జిల్లా పోలీసులు.

# నో పోలీస్, నో పార్టీ.. ఓన్లీ పబ్లిక్.. ఎమ్మెల్యే ఒంటరి పర్యటన

ఈరోజు (బుధవారం) కంకిపాడులో బుల్లెట్‌పై పర్యటించిన ఎమ్మెల్యే.. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామంలో ప్రధానంగా రోడ్, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని బోడె ప్రసాద్‌కు ప్రజలు విజ్ఞప్తి చేశారు. అలాగే గత ప్రభుత్వం పెన్షన్ ఆపేసిందంటూ ఒకరిద్దరు ఫిర్యాదు చేశారు.ప్రజల సమస్యలు విన్న బోడె ప్రసాద్... అన్ని సమస్యలు ఒక్కసారి పరిష్కరించటం సాధ్యం కాదని స్పష్టం చేశారు. తనకు ఉన్న సమయంలో సమస్యలు అన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే మండల కేంద్రమైన కంకిపాడులో రూ. 2 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు.

# బాధితులకు బాసటగా సి.ఎం. రిలీఫ్ ఫండ్: నలుగురికి చెక్కులు పంపిణీ



సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (నవంబర్ 05): సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని వట్పల్లి మండలంలోని మేడికుంద గ్రామంలో అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) అండగా నిలిచింది.

?కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్న నలుగురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించేందుకు చెక్కులను పంపిణీ చేసింది.

లబ్ధిదారులు వివరాలు:

కమ్మరి లక్ష్మి

తమ్మణ వీరప్ప / నాగప్ప

దూదేకుల శామీమ్ బీ

పాల్యా సరోజ / రావినాయక్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు, వారికి సకాలంలో సహాయం అందించినందుకు గౌరవనీయులు మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహా గారికి మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆర్థిక సహాయం వారికి ఎంతో ఉపశమనం కలిగించిందని పేర్కొన్నారు.

# హిందూ వాహిని - బైంసా ఆధ్వర్యంలో మహిళా చైతన్య సదస్సు






సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 5: మహిషా(బైంసా) ఆధ్వర్యంలో జరిగినటువంటి మహిళా సదస్సుకు వచ్చినటువంటి పెద్దలు మాట్లాడుతూ సమస్త హిందూ సమాజంలో మహిళలు సగభాగం కంటే అధికంగా ఉన్నారని మహిళల రక్షణయే దేశ రక్షణ అని సమసమాజ నిర్మాణం జరగాలంటే హిందూ మహిళలు రక్షించబడాలని ఈ సృష్టి ఉండాలంటే మహిళలు రక్షించాలని మహిళల యొక్క ఆత్మ గౌరవాన్ని మహిళలు యొక్క ఆత్మ రక్షణని మహిళల యొక్క సురక్షని మహిళలు కాపాడుకునేటువంటి విధంగా వ్యక్తిగతంగా శక్తివంతంగా కావాలని అదేవిధంగా ప్రతి ఇల్లు సురక్షితంగా ఉండాలని ప్రతి అమ్మాయి సురక్షితంగా ఉండాలని వక్తలు పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి విశ్రాంత ప్రధాన ఆచార్య శ్రీ సరస్వతీ విద్య పీఠం రాష్ట్ర సేవిక సమితి నిర్మల్ జిల్లా సహ కార్యావాహిక .శ్రీమతి అనురాధ గారు. మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అయిపోతుందని కుటుంబ విలువలను తెలుసుకొని భారతీయ కుటుంబ వ్యవస్థను పునర్నిర్మాణం భాగం మహిళల్లో బాధ్యత అని మహిళలు సృష్టికి మూలమని సృష్టి ధర్మమని ధర్మాన్ని పాటించేది మహిళలని ఈ ధర్మాన్ని అపవిత్రం చేయడానికి విదేశీ పుష్కరులు విశేష ప్రయత్నం చేస్తూ ఈ దేశాన్ని ధర్మాన్ని నాశనం చేయడానికి లవ్ జియాది పేరుతో మనల్ని మోసం చేస్తూ వంచన చేస్తూ సమాజంలో అనేకమందిని అనేక ఇబ్బందులకు గురి చేస్తూ మానసికంగా శారీరకంగా హింసించి హిందూ ధర్మాన్ని క్షణింప చేయడానికి ఇస్లామిక్ సామ్రాజ్యవాదం ప్రపంచమంతటా బీటలు వారి పని చేస్తుందని ఆమె హిందూ సమాజానికి సూచనగా సూచించింది అదేవిధంగా హిందూ వాహిని రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ ముడుపు యాదిరెడ్డి గారు మాట్లాడుతూ ఈరోజు ఏ ప్రభుత్వము ఏ రాజకీయ నాయకులు ఎలాంటి ప్రజాప్రతినిధులు మన ఇంటిని రక్షించలేరని మన ఇంటిని అదేవిధంగా మన ఆత్మ రక్షణని మనమే కాపాడుకోవాలని ఈ యొక్క భూ ప్రపంచంలోపల అందరికంటే శక్తివంతమైనటువంటి వ్యక్తులు మహిళలు అని చరిత్ర చెబుతోంది.అన్నారు.హిందూ వాహిని తెలంగాణా ప్రాంత సదస్సులు శ్రీమతి లీలా సురేష్ గారు మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన మహిళలు భారతదేశంలోనే ఉన్నారని అలాంటి యొక్క అనేక సందర్భాలు వారు సూచించారు ఆపరేషన్ సింధూరిలో మహిళలే ప్రపంచానికి ఆదర్శంగా అర్ధరాత్రి వెళ్లి శత్రు సైన్యాలను ధ్వంసం చేసి 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశారని అలాంటి శక్తి సామర్థ్యాలు ఉన్నటువంటి మహిళలు ఉన్నటువంటి దేశం కేవలం భారతదేశమే అని వారు ఉద్ఘాటించారు అదేవిధంగా వారు మాట్లాడుతూ ఈరోజు ప్రపంచంలో సృష్టిలో మనుషులు ఉండాలంటే హిందూ సమాజంలో హిందూ మహిళలు ఉండాలని హిందూ మహిళల యొక్క మాతృత్వం ను కాపాడడానికి మనందరం కృషి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో 1275 మంది మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి జన్మదిన వేడుకలు

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా 2000 మందికి అన్నదానం

## జన్మదిన వేడుకలు హాజరైన కోదాడ రాజకీయ ప్రముఖులు



అనంతగిరి: సందేశం టైమ్స్ .మండల కేంద్రంలోని రఘునాథ స్వామి ఆలయంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి రాజకీయ ప్రముఖులు అయన జన్మదిన కార్యక్రమానికి హాజరై పుష్పగుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేనేపల్లి చందర్రావు నిర్మల దంపతులు అనంతగిరిలోని శ్రీ రఘునాథ స్వామి, రామలింగేశ్వర స్వామి, హరిహర అయ్యప్ప దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేనేపల్లి చందర్రావు 87వ జన్మదినం సందర్భంగా హాజరైన అభిమానులు ఆయన చేత కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సుమారు రెండు వేల మంది అభిమానులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమమునికి రాజకీయ ప్రముఖులు పందిరి నాగిరెడ్డి పారా సీతయ్య, లక్ష్మారెడ్డి, గరినే శ్రీధర్, పెద్దనాటి వెంకటేశ్వరరావు, రావెళ్ల సీతారామయ్య, వేనేపల్లి వెంకటేశ్వరరావు, వేనేపల్లి చిన్న వెంకటేశ్వరరావు, వేనెపల్లి శ్రీనివాసరావు, నేలవెల్లి మదనమోహన్రావు, బషీర్, అల్తా హుస్సేన్, కత్రం భాస్కర్ రెడ్డి, లింగా రాఘవరెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, బాపూజీ రెడ్డి, గింజపల్లి రఘు తదితరులు హాజరైనారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్

సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (నవంబర్ 05): సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం సింగీతం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ప్రియతమ నాయకుడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు లబ్ధిదారుడు తుకారాం కు రూ 50,000 యాభై వేల రూపాయలు గల చెక్కును అందజేయడం జరిగింది. ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు రఫిక్ మియా, రాజు కురుమ సింగీతం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూస పటేల్, రాములు, కిష్టన్న అఫ్సర్, జాని గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్రీ మల్లన్న దేవాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం

**దీపోత్సవం సందర్భంగా ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి.**






సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 5నవంబర్: సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం మర్వేల్లి గ్రామంలోని శ్రీ మల్లన్న దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపోత్సవ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.దేవస్థాన ప్రాంగణం దీపాలతో నిండిపోగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై మల్లన్న స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా భజనలు, ఒగ్గుకథలతో ఆలయ పరిసరాలు ఘనంగా మారాయి.ఈ కార్యక్రమంలో ఒగ్గు శ్రీశైలం, ఒగ్గు రమేష్, ఒగ్గు కిష్టయ్య తదితరులు పాల్గొని స్వామి సేవలో నిమగ్నమయ్యారు. భక్తులు దీపాలను వెలిగించి మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

# వాయిలసింగారం-రత్నవరం రహదారిలో ఒరిగిన 11కేవీ విద్యుత్ స్తంభం



సందేశం టైమ్స్ అనంతగిరి ప్రతినిధి: అనంతగిరి మండల పరిధిలోని వాయలసింగారం నుండి రత్నవరం వెళ్లే రహదారిపై ప్రస్తుతం ఓ 11కేవీ విద్యుత్ స్తంభం తీవ్ర ప్రమాదకరంగా ఒరిగిపోయి ఉంది. ఈ విషయంపై సంబంధిత అధికారుల పట్టింపు కరువైంది అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో, ఈదురుగాలులతో కూడిన వర్షాలు ఎప్పుడైనా పడే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభం ఎప్పుడైనా పడిపోయే ప్రమాదం ఉందని స్థానిక రైతులు, వాహనదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.రహదారి వెంబడి ఇంత పెద్ద ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ, విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఎటువంటి ప్రాణ నష్టం లేదా ప్రమాదం సంభవించక ముందే, అధికారులు తక్షణమే స్పందించి, ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాన్ని పునరుద్ధరించాలని వారు గట్టిగా కోరుతున్నారు.

# బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలి



సందేశం టైమ్స్ :-పుల్కల్ మండలం ప్రతినిధి నవంబర్ 05 సంగారెడ్డి జిల్లా: మన బతుకులకు భరోసానిచ్చిన కారు గుర్తుకు ఓటు వేయాలి. బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా ప్రచారం లో పుల్కల్ మండల బి ఆర్ స్ పార్టీ నాయకులు అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని షేక్ పేట్ డివిజన్ మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎర్రగడ్డ ప్రజలతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా సింగూర్ బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు చిట్టెపు వీరారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి చెయ్యి చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన బతుకులకు భరోసానిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్‌పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

# బహిరన్ దిబ్బ గ్రామంలో ఘనంగా కార్తీక పౌర్ణమి





సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ ఇంచార్జి నవంబర్ 5: అల్లాదుర్గం మండలం లోని బహిన్ దిబ్బ గ్రామం కార్తీకమాసంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆడపడుచులందరూ వచ్చి హనుమాన్ మందిరం వద్ద దీపాలు వెలిగించడం జరిగింది.ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఘనంగా దిపారాధన చేయడం జరిగింది ఈ దీపోత్సవం లో బహిరన్ దిబ్బ గ్రామ పెద్దలు వీరశైవ లింగాయత్ .యువకులు రాజు. ప్రవీణ్. మానెప్ప. నవీన్. బసవరాజ్. నాగరాజ్. అంజి. సంగమేశ్వర్. తదితరులు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం కచ్చితంగా ఇవ్వాల్సిందే - మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్

**మేకల పాపయ్య చిత్రపటానికి నివాళులర్పించిన బొల్లం మల్లయ్య యాదవ్**






సూర్యాపేట సందేశం టైమ్స్ నవంబర్ 5: రైతులు పండించిన పంటలకు నష్టపరిహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఖచ్చితంగా ఇవ్వాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**తుఫాన్ నష్టాన్ని పరిశీలన:**

బుధవారం, సూర్యాపేట జిల్లా మోతే మండల పరిధిలోని సర్వారం గ్రామంలో ఇటీవల తుఫాన్ కారణంగా నేలమట్టమైన పంట పొలాలను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు.

వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కచ్చితంగా ఇవ్వాల్సిందే అని, రైతులకు అత్యంత త్వరలోనే రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఐకెపి కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని రైతులు నష్టపోకుండా, తేమశాతం చూడకుండానే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే, తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, నాయకులు మిక్కిలినేని సతీష్, పల్స మల్సూర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**మేకల పాపయ్యకు నివాళి:**

మోతే మండలం సర్వారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల పాపయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.

బుధవారం సర్వారం గ్రామంలో పాపయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేకల పెద్ద పాపయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**పాపయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.**

ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు పలుసు మల్సూరు, మండల నాయకులు మిక్కిలినెని సతీష్, కుదురుపాక రమేష్, ఉప్పల మల్లయ్య, గురవయ్య మల్లయ్య, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.


# సంగారెడ్డి లో దీక్ష, జేఏసి చైర్మన్ ప్రభు గౌడ్ అధ్యక్షతన





సందేశం టైమ్స్: నారాయణఖేడ్ ఇంచార్జ్ నవంబర్ 5: ఈరోజు సంగారెడ్డి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ ప్రభు గౌడ్ అధ్యక్షతన బీసీ జేఏసీ టీస్టీరింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ శ్రీ ఆర్ కృష్ణయ్య గారి పిలుపుమేరకు ఒకరోజు నిరాహార దీక్ష సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మంగళవారం నాడు నిరాహార దీక్ష చేయుటకు జేఏసీ సమావేశంలో నిర్ణయం చేయడం జరిగినది కావున జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులందరూ దీక్షకు తప్పకుండా హాజరు కాగలరని కోరుచున్నాము. ఇట్టి సమావేశంలో అన్ని బీసీ సంఘాల నాయకత్వం నాయకత్వాన్ని కలుసుకుంటూ ఆహ్వానించాలని నిర్ణయించడం జరిగినది. ఈ సమావేశము ఏజెండా బీసీలకు 42% రిజర్వేషన్ల సాధించడం అన్ని రాజకీయాలకు రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచి రిజర్వేషన్లు సాధించుకోవాలని ముఖ్య ఉద్దేశం అని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో బి సి జే ఎ సి వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ, కుమ్మరి సాయిలు, వైస్ చైర్మన్ శ్రీధర్ మహేంద్ర, కన్వీనర్ పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్, బి సి సంక్షేమ సంఘం కార్మిక విభాగం అధ్యక్షులు జి సుదర్శన్ గౌడ్. జి సుధాకర్ గౌడ్, జి. మల్లేష్ కో కన్వీనర్ లు మంగ, నాయకులు,మానస, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం. నారాయణఖేడ్ వాసులు మృతి





సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ ఇంచార్జి నవంబర్ 5: కర్ణాటక రాష్టంలోని హొలిఖేడ్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది ఇందులో నారాయణఖేడ్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన ముగ్గురు బుధవారం మృతి చెందారు. కర్ణాటక రాష్ట్రంలోని గానుగాపూర్ దత్తాత్రేయ స్వామి క్షేత్రాన్ని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మృతులు నవీన్. రాచప్ప.కాశీనాథ్. తో పాటు ప్రతాప్ కూడా తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు

# గిరిజన శాస్త్రవేత్తపై వేధింపుల పర్వ

గుంటూరు సిటీ, నవంబరు 5 సందేశం టైమ్స్ :'నువ్వో జోకర్‌వి... అయినా నువ్వు తెలుగు మీడియం... నీకు అసలు ఇంగ్లిష్ రాదు కదా? మరి ఇంగ్లిష్‌లో ఎలా ఫిర్యాదు తయారు చేశావ్..? నువ్వేమైనా దేశోద్ధారకుడివా? వీసీపై ఫిర్యాదు చేసి చాలా తప్పు చేశావు. వెంటనే ఆ ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలి. లేకపోతేనీ బతుకు రోడ్డుపాలే'... ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న గిరిజన ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్తకు విచారణ పేరుతో ఎదురైన వేధింపులు ఇవీ. విచారణ పేరుతో తోటి ప్రొఫెసర్లు దూషించడంతో తీవ్ర మానసిక వేదన చెందిన బాధితుడు గుండెపోటుతో ఆస్పత్రి పాలయ్యారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ వర్సిటీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, వాటిపై విచారణ నిర్వహించాలని అక్కడ పనిచేస్తున్న ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ శ్యాంరాజ్ ఆగస్టు 30న గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. గతరెండేళ్లుగా ఫైనాన్స్ కమిటీని ఏర్పాటు చేయకుండానే రూ.వందల కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నారని, బదిలీలు, పదోన్నతులకు భారీగా నగదు వసూలు చేస్తున్నారని, తన బదిలీకి కూడా డబ్బులు డిమాండ్ చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వీసీపై విచారణకు గవర్నర్ కార్యాలయం ఇన్‌చార్జి ఆదేశించడంతో సెప్టెంబరు 21న వ్యవసాయ శాఖ ఎక్స్‌అఫిషియో కార్యదర్శి విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.

# టైగర్ రిజర్వ్ అడ్డంకి లేనట్టే!



మహబూబ్‌నగర్, నవంబరు 5 (సందేశం టైమ్స్) : పర్యావరణానికి, జంతుజాలానికి, టైగర్ రిజర్వ్ సమతుల్యతకు ఎలాంటి ఆటంకాలూ లేకుండానే శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌ను పూర్తిచేయవచ్చని ప్రభుత్వం నియమించిన నిపుణులు చెబుతున్నారు. రెండేళ్ల వ్యవధిలో ప్రాజెక్టును పూర్తిచేయవచ్చని వారు పేర్కొంటున్నారు. ఈ టన్నెల్‌ను ప్రారంభించినప్పుడు టీబీఎం (టన్నెల్ బోరింగ్ మిషన్) పద్ధతిలో చేపట్టిన సంగతి తెలిసిందే. ఏళ్ల తరబడి పనులు నిలిచిపోవడం, భూపొరల్లో వచ్చిన మార్పుల కారణంగా ఈ ఏడాది పనులు పునఃప్రారంభించిన సమయంలో టన్నెల్ కూలిపోయి ఎనిమిది మంది కార్మికులు చనిపోయారు. టీబీఎం కూడా పూర్తిగా ధ్వంసమైంది. మిగిలిన 9 కిలోమీటర్లనూ పూర్తిచేస్తే 3 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడంతో పాటు.. పైసా ఖర్చు లేకుండా 30 టీఎంసీల వరకూ నీటిని తీసుకోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. కానీ.. టీబీఎం పద్ధతిలో టన్నెల్ పూర్తిచేయడానికి వీలు లేదు కాబట్టి.. డీబీఎం (డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్) పద్ధతిలో చేయాలని నిర్ణయించింది. అయితే టన్నెల్ ఉన్న ప్రాంతం మొత్తం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఉండటం, భూ పొరల్లో మార్పుల వల్ల షీర్ జోన్లు ఇంకా ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియకపోవడంతో.. దేశంలోనే తొలిసారి హెలిబార్న్ ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ విధానం ద్వారా మినరల్స్, షీర్ జోన్స్, వాటర్ బాడీస్ ఎక్కడున్నాయో తెలుసుకోవడానికి సర్వే చేపట్టింది. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా మన్నెవారిపల్లి ఔట్‌లెట్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి సర్వేను పరిశీలించారు. సర్వే నివేదిక అందిన తర్వాత ప్రభుత్వం ఏ విధంగా టన్నెల్ నిర్మాణాన్ని కొనసాగిస్తుంది? అనే ఆసక్తి అందరిలో కలుగుతోంది. ఎందుకంటే.. ఆ ప్రాంతంలో టైగర్ రిజర్వ్ ఉండటం, గత టీబీఎం విధానంలో ఇన్‌లెట్ అండ్ ఔట్‌లెట్ మాత్రమే ఉండి ఆడిట్‌లు లేకపోవడంతో డీబీఎం పద్ధతిలో చేస్తే కొన్ని సవాళ్లు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి.

# గంజాయి బ్యాచ్ ఆగడాలు.. పోలీసుల వింత సమాధానాలు




రంగారెడ్డి, నవంబరు 5(సందేశం టైమ్స్) : రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రబొడ కాలనీలో గంజాయి గ్యాంగ్ రెచ్చిపోయింది. పార్క్ చేసిన కార్ అద్దాలు ధ్వంసం చేసి హంగామా చేసింది. ఈ విషయమై ప్రశ్నించిన యజమానితో గంజాయి బ్యాచ్ దురుసుగా ప్రవర్తించింది. 'నాకు పగలగొట్టాలని అనిపించింది అందుకే పగలగొట్టాను' అంటూ దురుసుగా సమాధానం ఇచ్చిన ఆ బ్యాచ్.. అవసరమైతే కారు మొత్తం తగలబెడతాము అంటూ బెదిరింపులకు పాల్పడింది. అడ్డు వచ్చిన వారిపై దాడులకు పాల్పడుతూ హాల్‌చల్ చేసింది. దీంతో గంజాయి బ్యాచ్ ఆగడాలపై స్థానికులు పోలీసులకు ఫోన్ కాల్ చేసి సమాచారం ఇచ్చారు. అయితే ఫిర్యాదు చేస్తేనే వస్తామని ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో వింత సమాధానం ఇచ్చారు. దీంతో పోలీసుల తీరుపై ఎర్రబొడ వాసుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులు నమోదు కాకుండా లీడర్లు నముదాయిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కాగా.. ఎర్రబొడలో బీరప్ప గుడి మెట్లపై కొందరు వ్యక్తులు మద్యం సేవించి బీర్ బాటిల్స్ అక్కడే పడేస్తున్న పరిస్థితి. ఈ విషయంపై ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడంలేదంటూ స్థానికులు ఆరోపించారు. గతంలో కూడా అదే ప్రాంతంలో గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. పలువురు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించింది. గంజాయి బ్యాచ్ వెకిలి సైగలతో మహిళలు ఆవేదనకు గురైన పరిస్థితులు ఉన్నాయి. అయితే తాజాగా గంజాయి బ్యాచ్ చేసిన ఆగడాలపై సమాచారం అందించినా కూడా ఇప్పటికీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోకపోవడంతో స్థానికులు ఫైర్ అవుతున్నారు.:

# ఆర్థికభారం భరించలేకే నిరవధిక బంద్



ఖమ్మం అర్బన్, నవంబరు 5(సందేశం టైమ్స్) : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలంటూ రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించామని, చివరికి ఆర్థిక బాధలు భరించలేకనే కాలేజీల నిరవధిక బంద్ చేస్తున్నామని ఖమ్మం జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు తెలిపారు. ఖమ్మంలోని శ్రీచైతన్య కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐటీ కళాశాల కృష్ణ, శ్రీచైతన్య కళాశాల శ్రీధర్, ప్రియదర్శిని కళాశాల నవీన్‌బాబు, బొమ్మ కళాశాల రాజేశ్వరరావు, డేర్ కళాశాల కిరణ్‌లు మాట్లాడుతూ ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీఈడీ వంటి వృత్తి విద్యాకోర్సులు చదువుతున్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. %బకాయిలు భారీగా పేరుకుపోవడంతో కాలేజీలు నడపలేక గత్యంతరంలేని పరిస్థితుల్లోనే అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు నిరవధిక బంద్ చేస్తున్నట్లు తెలిపారు. రెండోరోజు మంగళవారం సైతం బంద్ సంపూర్ణంగా జరిగిందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్.. విద్యాసంస్థల ఫీజు బకాయిలను మాత్రం పట్టించుకోవట్లేదని విమర్శించారు. దసరాకు, దీపావళికి చెల్లిస్తామంటూ హామీలిచ్చి మొండిచేయి చూపిందని ధ్వజమెత్తారు. బయట వడ్డీకి, బ్యాంకుల్లో రుణాలు తెచ్చి ఇప్పటివరకు కళాశాలలను నడిపామని, ఇక నడిపే స్తోమత లేదని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. అదే పథకాన్ని నేటి కాంగ్రెస్ సర్కారు అమలు చేయలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే 60 శాతం వాటా అందిస్తున్నదని, మిగిలిన వాటాను సైతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడం దారుణమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు ఆర్థికభారం తలపోటులా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఫీజు బకాయిలు ఇచ్చేవరకూ నిరవధిక బంద్ కొనసాగుతూనే ఉంటుందని తేల్చిచెప్పారు.

# అకాల వర్షం.. ఆగమాగం



నవంబరు 5 (సందేశం టైమ్స్) : రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన అకాల వర్షంతో రైతులు ఆగమాగమయ్యారు. కుండపోతగా వర్షం కురవడంతో చేతికొచ్చిన పంట నీటి పాలైంది. వరంగల్‌లో భారీ వర్షం ధాటికి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మక్కలు, పత్తి, ఇతర సరుకులు తడిసిపోయాయి. ధరలు నిర్ణయించిన తరువాత వర్షం కురవడంతో రెండు గంటల పాటు కొనుగోళ్లను వ్యాపారులు నిలిపివేశారు. చివరకు క్వింటాల్‌కు 1–2కిలోల మేర అధికంగా తరుగు తీసి కొనుగోలు చేశారు. కేసముద్రం మార్కెట్ యార్డులోనూ రైతుల తీసుకొచ్చిన మక్కలు వరదలో కొట్టుకుపోయాయి. తేమ శాతం తగ్గేందుకు నాలుగైదు రోజులుగా ఆరబెట్టుకున్న మక్కలు తడిసిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి, పోతిరెడ్డిపేట, వెంకట్రావ్‌పల్లె, మానకొండూర్ మండలంలోని గంగాధర, గన్నేరువరం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం నీళ్లల్లో కొట్టుకుపోయింది. నాగర్‌కర్నూలులో వర్షం దంచికొట్టడంతో పలు కాలనీల రోడ్లు వాగులను తలపించాయి. నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో 5.6, ?నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలంలో 4.43, తాడూరులో 3.95సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో భారీ వర్షం కురవగా ప్రభుత్వ కార్యాలయాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. టీటీడీ కల్యాణ మండపం, మినీ పాలశీతలీకరణ కేంద్రం, తహసీల్దార్ కార్యాలయ భవనంలోకి ఐదు రోజుల క్రితం వరద నీరు చేరుకోగా, మండల పరిషత్ కార్యాలయంలోకి రెండు రోజుల క్రితం వరద చేరి కార్యకలాపాలు నిలిచిపోయాయి. స్థానిక ఐకేపీ కేంద్రంలో 65 మంది రైతులకు చెందిన ధాన్యం రాశులు తడిసి ముద్దగా మారాయి.

# పర్దిపురంలో ఆర్టీసీ బస్సులు నిలపాలి



అయిజ, నవంబరు 5(సందేశం టైమ్స్) :ఆర్టీసీ బస్సులు నిలపడంలేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. ఆర్టీసీ బస్సులు నిలపకపోవడంతో సమయానికి పాఠశాలలు, కళాశాలలకు సమయానికి చేరుకోలేక విద్యాబోధన కోల్పోతున్నామని విద్యార్థులు మండిపడ్డారు. అయిజ మున్సిపాలిటీ పరిధిలోని పర్దిపురం గ్రామంలోని అయిజ-కర్నూల్ అంతర్రాష్ట్ర రోడ్డుపై విద్యార్థులు, తల్లిదండ్రులు బైఠాయించారు. %ఉదయం 8గంటల నుంచి పర్దిపురం గ్రామంలో నిలిచినా కర్నూల్ వైపు నుంచి వచ్చే బస్సులు డ్రైవర్లు, కండక్టర్లు నిలపకుండా పోతున్నారని వాపోయారు. బస్సులు ఖాళీగానే వెళ్తున్నా పట్టించుకోకుండా వెళ్లడంతో పాఠశాల లు, కళాశాలలకు వెళ్లలేకపోతున్నామని వి ద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో స్టాప్ ఉన్న విషయమే డ్రైవర్లు, కండక్టర్లు మ ర్చిపోయారని పేర్కొన్నారు. బస్సులు నిలుపని విషయం డీఎం, ఆర్టీసీ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతోనే రోడ్డుపై బైఠాయించామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల సమయాలకు ప్రత్యేకంగా విద్యార్థుల కోసం బస్సులను ఏర్పాటు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని, శాంతినగర్, జులెకల్, వెంకటాపూర్, పర్దిపురం వరకు ప్రత్యేకంగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. దాదా పు రెండు గంటల పాటు అంతర్రాష్ట్ర రోడ్డు పై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందు లు పడ్డారు. విషయం తెలుసుకున్న అయిజ ఎస్సై శ్రీనివాసరావు, ట్రైనీ ఎస్సై తరుణ్‌కుమార్‌రెడ్డి పర్దిపురంకు చేరుకొని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు నచ్చచెప్పారు. ఆర్టీసీ డీఎంతో ఎస్సై బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య..

హైదరాబాద్:నవంబరు 5 (సందేశం టైమ్స్) : మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఓ వ్యక్తి కుశాయిగూడా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సింగిరెడ్డి మీన్‌రెడ్డి(32) అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. పోలీసులు, స్థానికులు రక్షించడానికి ప్రయత్నం చేయగా.. అప్పటికే మీన్‌రెడ్డి మృతి చెందాడు. అనంతరం మీన్‌రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మీన్‌రెడ్డిని దమ్మాయిగూడ నివాసిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది

# బనకచర్ల, ఆల్మట్టిపై సుప్రీంకు!



హైదరాబాద్, నవంబరు 5(సందేశం టైమ్స్) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పోలవరం–బనకచర్ల అనుసంధానంతో పాటు కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును అడ్డుకోవడానికి సుప్రీంకోర్టును ఆశ్రయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఇప్పటికే సుప్రీంకోర్టులో ఒక కేసు ఉంది. తాజాగా మరో ఇంటర్‌లొక్యూటరీ అప్లికేషన్(ఐఏ) వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆల్మట్టి డ్యాంలో 524.256 మీటర్ల ఎత్తులో నీటిని నిల్వ చేసేలా పనులను 2002 నాటికే కర్ణాటక సర్కారు నిర్మాణం పూర్తి చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో 519.06 మీటర్ల ఎత్తు మేరకే(129.72 టీఎంసీ) నీటిని నిల్వను పరిమితం చేసింది. ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపు పనులు పూర్తి చేశామని, నీటి కేటాయింపులు చేయకపోతే ఆ పనులకు చేసిన వ్యయం వృథా అవుతుందని బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఎదుట కర్ణాటక ప్రభుత్వం వాదించింది. ఆ వాదనతో ఏకీభవించిన ట్రైబ్యునల్ అప్పర్ కృష్ణా ప్రాజెక్టుకు గతంలో బచావత్ ట్రైబ్యునల్ 75% లభ్యత ప్రాతిపదికన కేటాయించిన 173 టీఎంసీలను కొనసాగిస్తూ, 65% లభ్యత ఆధారంగా మరో 130 టీఎంసీలను కేటాయించింది.

(Sandesham Times) TG TEL/25/A0348"Title: Sandesham Times"Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206"Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,"3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206" Phone: 9052045435."Printed at: Sunday Printing Press,"3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006